


# పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మిగతా 6లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 9-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



# ఏదీ చేయూత



నల్గొండ, జూలై 8

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా సామాజిక భద్రతా పింఛన్లు చేయూత పథకం ద్వారా అందిస్తామని ప్రకటించింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న కొత్తగా లక్ష పింఛన్లను మంజూరు చేస్తామని ప్రకటించింది. గతంలో దరఖాస్తు చేసుకున్న వారే కాకుండా కొత్తగా అర్హులైన వందలాది మంది పింఛన్ల కోసం అర్జీలు పెట్టుకొని ఎప్పుడెప్పుడు చేయూత అందుతుందనే ఆశతో ఎదురుచూశారు. జూన్ 2న ఎటువంటి ప్రకటన రాకపోవడంతో నిరాశ చెందారు. దరఖాస్తు చేసుకున్న వారు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమాల్లో కూడా అనేక మంది చేయూత పింఛన్లకోసం దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా మంజూరు చేసే పింఛన్లలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు ప్రాధాన్యం ఇస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రకటించారు. మరోవైపు కొంత మంది ఇప్పటికీ సంబంధిత అధికారులకు దరఖాస్తు ఫారాలను అందిస్తూనే ఉన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 57 ఏళ్ళు నిండిన వారందరికీ వృద్ధాప్య పింఛన్లు ఇస్తామని ప్రకటించింది. దీంతో 57 ఏళ్లు పైబడిన వారంతా పెన్షన్ల కోసం దరఖాస్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో పెన్షన్లకు సంబంధించిన ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఓపెన్ కాక పోవడంతో అప్పుడు దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేసి పెట్టారు. ఇక ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరిస్తూనే ఉన్నారు.

## క్యాన్సర్ చికిత్సలో సాంకేతిక విప్లవం...
## ట్రూ బీమ్ హైపర్ సైట్ యంత్రం

- -సికింద్రాబాద్ యశోదా కే సొంతం
- - సౌత్ ఇండియాలో మొదటిది, ఇండియా వ్యాప్తంగా రెండోది
- -వ్యాధి నిర్ధారణ, చికిత్సలో కచ్చితత్వం
- - స్వల్ప వ్యవధిలో వ్యాధి నయం చేసే టెక్నాలజీ
- - ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్, క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ రామకృష్ణ ప్రసాద్

మిగతా 5లో...

## రైతుల పట్ల సర్కారుది సవితి ప్రేమే బీఆర్ఎస్

-కన్నేపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించాలి - ఎస్సారెస్పీ కాలువలకు నీరు విడుదల చేయాలి

- మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

నూతనకల్ జులై 08 (ప్రజాజ్యోతి):
కన్నేపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించి, ఎస్సారెస్పీ కాలువల ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు, తాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.

మిగతా 6లో...



## పశువుల వాహనం పట్టివేత

ముగ్గురిపై కేసు నమోదు

మిగతా 6లో...



## మహిళా కమిషన్ సభ్యు రాలికి ఘన సన్మానం చేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి



భువనగిరి,జూలై 8(ప్రజాజ్యోతి): హైదరాబాద్ లోని బుద్ధ భవన్ లో తెలంగాణ,రాష్ట్ర,మహిళా కమిషన్ మెంబర్ గా ఎన్నికైన ఉజ్మా షాకీర్ ని,సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన యాదాద్రి,భువనగిరి జిల్లా డిసిసి,ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో మైనారిటీ లకు సముచిత న్యాయం కల్పిస్తు న్నారని అన్నారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి,చాలా కష్టపడ్డారని అన్నారు. అలా పార్టీ కొరకు కష్టపడ్డ వారికి ఖచ్చితంగా న్యాయం దొరుకుతుందని అన్నారు.

## అమరవీరుల యాదిలో జిఎంపిఎస్ రాష్ట్ర స్ఫూర్తియాత్రను జయప్రదం చేయండి

### ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 08(ప్రజాజ్యోతి): గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అమరవీరుల యాదిలో రాష్ట్ర స్ఫూర్తి యాత్ర ఈనెల9,10 తేదీలలో సూర్యాపేట సూర్యాపేట జిల్లాలో జరుగుతుందని ఈ యాత్రను గొర్రెల,మేకల పెంపకం దారుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ పిలుపునిచ్చారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో ఈ నెల 9,10 తేదీలలో సూర్యాపేట జిల్లాలో జరిగే అమరవీరుల స్ఫూర్తి యాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల,మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర జిఎంపిఎస్ కు ఉందన్నారు.సంఘం పోరాట ఫలితంగా 559,1016 వంటి జీవోలు సాధించుకోవడం జరిగిందన్నారు.ఈ 30 ఏళ్ల ప్రస్థానంలో గొర్రెల కాపరుల హక్కుల కోసం పోరాడిన అమరులైన 8 మంది అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం అభినందనీయం అన్నారు.గొర్రెల కాపరులకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలన్నారు.ప్రమాదం వల్ల చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేసియా చెల్లించాలన్నారు.ఎండకు ఎండి,వానకు తడిసి పుట్టల్లో,గుట్టల్లో పడుకుంటూ ప్రమాదాలకు గురవుతున్న గొర్రెల కాపరుల బతుకులు ఘోరంగా ఉన్నాయన్నారు.మూగజీవాలకు మందల వద్దని వైద్యం అందించాలన్నారు.పాలకులు ఎందరో మారిన గొర్రెల,మేకల పెంపకం దారుల బ్రతుకులు మాత్రం మారలేదన్నారు.తమ హక్కుల సాధన కోసం గొర్రెల మేకల పెంపకం దారులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మాజీ జిల్లా నాయకులు మట్టిపెల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మాజీ జిల్లా నాయకులు వజ్జా వీరయ్య యాదవ్,జి ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్,యాదవ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు బయ్య మల్లికార్జున యాదవ్,టాప్రా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కంచు గట్ల శ్రీనివాస్, రజిక సంఘం జిల్లా నాయకులు కూసు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

రామన్నపేట, జూన్ 8 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పండ్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ డిసిసి సెక్రెటరీ కొత్తపల్లి అబ్రహం కుమార్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ వనం చంద్రశేఖర్ సాల్వేర్ అశోక్ బొడ్డ



సాలయ్య మిర్జా బషీర్ బేక్ జిల్లా వెంకటేశం గుత్తా నర్సిరెడ్డి రాయిని రమేష్ మొహమ్మద్ అక్రమ్ గోదాస్ శ్రీమన్నారాయణ మీర్జా అస్లం బేగ్ మహమ్మద్ రిజ్వాన్ గొలుసుల ప్రసాద్ కొమ్ము నాగరాజు బండ అంజిరెడ్డి ఏం మల్లేష్ బి సాయి కుమార్ మహమ్మద్ అజార్ కేశవ దాసు ఉదయ్ సాయికుమార్ కక్కిరేణి రవీందర్ చింతల కృష్ణ గంగాపురం శంకర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బైరబోయిన శోభ కాలేరు రేఖ కాలేరు లక్ష్మి కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందించడంలో పీఏసీఎస్ కీలక పాత్ర పోషించాలి

### -దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





కొండమల్లెపల్లి, జూలై 8, (ప్రజాజ్యోతి): కొండమల్లెపల్లి రైతు సేవా సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ రిటైల్ ఔట్‌లెట్‌ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందించడం ద్వారా వారి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. రైతులు నకిలీ వ్యవసాయ ఇన్‌పుట్ల బారిన పడకుండా సహకార సంఘాల ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలని సూచించారు.పీఏసీఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ రిటైల్ ఔట్‌లెట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు అవసరమైన అన్ని వ్యవసాయ సేవలను ఒకేచోట పారదర్శకంగా, సరసమైన ధరలకు అందిస్తూ సహకార సంఘం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి 77 వ జయంతి సందర్భంగా ఘన నివాళి

నార్కట్ పల్లి, జూలై 8 ( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లంల గ్రామంలోదివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి 77 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య మాట్లాడుతూ...డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి, రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి ఉదయసముద్రం ప్రాజెక్టు ద్వారా సాగునీటి ప్రయోజనాలుఅందించడంలో డాక్టర్ వైఎస్సార్ పాత్ర చిరస్మరణీయమని,అందుకే ఆయన నల్గొండ జిల్లా ప్రజలతో పాటు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు,రైతుల హృదయాల్లో



శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉప సర్పంచ్ నల్లబోతు సత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్లంల అంజిరెడ్డి,పల్లె నరేందర్ రెడ్డి,సోమనబోయిన యాదయ్య, కోమటిరెడ్డి బ్రదర్స్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గడుసు శశిధర్ రెడ్డి, మైల యాదయ్య, వార్డు మెంబర్లు ఈపూరి నరసింహ, బొడిగె స్వామి,సోమనబోయిన మధు, సోమనబోయిన నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులుబింగి శ్రీను,సోమనబోయిన లక్ష్మణ్,మిర్యాల గోవర్ధన్,సోమనబోయిన స్వామి,విశ్వనాధుల గణేష్,పులిజాల చింటూ, సోమనబోయిన సత్య నారాయణ,కల్లూరి వినోద్ సోమనబోయిన మహేష్, బొప్పని జానీ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-మండల కార్యదర్శి చింతపల్లి బయన్న**



**నార్కట్ పల్లి, జూలై 8 ( ప్రజా జ్యోతి ):** ఈనెల 9వ తేది న నకరేకల్ లో నర్ర రాఘవరెడ్డి స్మారక భవన్లో జరిగే సిపిఐ(ఎం) పార్టీ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ క్లాసులకు పార్టీ శాఖ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు హాజరు కావలెను ఈ క్లాసులు భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలకు దోహదపడేందుకు ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, కొప్పు శ్రవణ్,దండురవి,ఆమనగంటి ఐలయ్య, వార్డు మెంబర్ మంద గిరి పాల్గొన్నారు.

## సర్ సవరణ ప్రక్రియపై అఖిలపక్ష సమావేశం



**హాలియా,జూలై8(ప్రజా జ్యోతి) :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ ఎన్నికల అధికారి నిడమానూరు తహసిల్దార్ జంగాల కృష్ణయ్య అఖిలపక్ష రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా ( సర్) సవరణపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూతులు ఏజెంట్లు ( బిఎల్ఎ) ద్వారా ప్రతి ఓటరుకు ఏ న్యూమరేషన్ ఫారం అందే విధంగా చూడాలని,పూర్తిచేసిన వివరాలను వెంటనే బిఎల్ఓలకు సమర్పించాలని స్పష్టం చేశారు. లేనియెడల ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు.అనంతరం హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల పేర్లు వేరువేరు పోలింగ్ బూతులలో ఉండడం వలన ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఒకే బూతులో ఓటు హక్కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ అఖిలపక్ష పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## హైదర్‌పూర్‌లో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం



**భూదాన్ పోచంపల్లి, జూలై 8(ప్రజాజ్యోతి):** మండలంలోని హైదర్పూర్ గ్రామంలో కాసాల లక్ష్మి నర్సిరెడ్డి (నల్గొండ గద్దర్) వ్యవసాయ క్షేత్రంలో 3 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఎకరానికి రూ.50,918 వరకు రాయితీ అందిస్తోందని, నాలుగో సంవత్సరం నుంచి 30 ఏళ్ల పాటు దిగుబడి వచ్చి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి మాధవి, మండల వ్యవసాయ అధికారి శైలజ, జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు శిరీష, హరీశ్‌తో పాటు పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## తొగర్రాయిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**కృష్ణన్న పోరాటాల ఫలితమే నేటి సంక్షేమ పథకాలుద- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు**




**కోదాడ రూరల్, జూలై 8 (ప్రజాజ్యోతి):** కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు యలమర్తి వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకులు యలమర్తి శౌరి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, యలమర్తి రాము మాదిగలు ప్రసంగిస్తూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమాజానికి చేసిన అసమాన సేవలను కొనియాడారు. కృష్ణన్న చేసిన అలుపెరుగని పోరాటాల ఫలితంగానే ఈరోజు సమాజంలో వికలాంగులకు నాలుగు వేల రూపాయల పింఛను, వృద్ధులకు, వితంతువులకు రెండు వేల రూపాయల పింఛను అందుతున్నాయని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం సాధనతో పాటు, మరెన్నో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మహోన్నత నాయకుడు మందకృష్ణ మాదిగ అని వారు కొనియాడారు.?ఈ ఘనమైన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎనిమిదో వార్డు సభ్యురాలు కొండపల్లి నాగమ్మ లచ్చయ్య, ఏడో వార్డు సభ్యుడు చెడపంగు కిషోర్, ప్రముఖ నాయకులు మంద శంబయ్య, యలమర్తి సహదేవ, ఎంఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండపల్లి మనీ, యలమర్తి వెంకట్నారయణ, యలమర్తి నాగరాజు, యలమర్తి వెంకటేశ్వర్లు, యలమర్తి చింటు విజయ్, యలమర్తి ఆదాము, యలమర్తి వీరబాబు, మంద రాంబాబు, మంద చంద్రశేఖర్, యలమర్తి సుదర్శన్, కలకొండ బాబురావు, మంద నాగన్న, కరుపాటి సురేష్, యలమర్తి సైదులు, కొండపల్లి సత్తయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మాజీ సీఎం వైఎస్సార్ జయంతి వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, జూలై 8 (ప్రజాజ్యోతి):** దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా భూదాన్ పోచంపల్లి మండలంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు సంక్షేమం వంటి పథకాలతో పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోసుకొండ సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్, పడాల సతీష్ చారి, బద్దం రాజేశ్వర్ గౌడ్, కేసారం సురేందర్ రెడ్డి, గుత్తి బాలశంకర్, శాపాక శంకర్, రేవెల్లి యాదగిరి, కోట బాలకృష్ణ, సురేందర్, కళ్లెం సాయిలు, బైరు శివాజీ గౌడ్, గుండ్ల శ్రీరాములు, కుందారపు మల్లేష్, పాలకూర్ల ఉపేందర్, పున్న నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ



**సూర్యాపేట కలెక్టరేట్ జూలై 08(ప్రజాజ్యోతి):** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల సంఖ్య 1200 దాటితే అక్కడ అదనంగా మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా,ఆయా ప్రాంతాల్లో కొత్త పోలింగ్ స్టేషన్ అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ ప్రక్రియలో భాగంగా పేర్ల సవరణ,ప్రదేశాల మార్పు,కొత్త కేంద్రాల ఏర్పాటు అనే మూడు అంశాలపై దృష్టి పెట్టినట్లు వివరించారు.పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించి క్లియర్ కట్ షెడ్యూల్ ఉందని పేర్కొన్నారు.జూలై 24న కొత్త కేంద్రాల ప్రతిపాదనలు పంపబడతాయని కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అనుమతి లభించిన పిమ్మట,జూలై 31న కొత్త కేంద్రాలతో కూడిన డ్రాఫ్ట్ జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల సూచనలు,అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.తహసీల్దార్,ఆర్డీఓ స్థాయిల్లో జరిగే సమావేశాలకు మండల,నియోజక వర్గ స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిదులు హాజరై తమ సూచనలు,అభ్యంతరాలు తెలపాలని కోరారు.రాజకీయ పార్టీలు,ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ప్రేమ్ రాజ్,వివిధ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వరరావు,కోట గోపి,స్టాలిన్,ఎండీ అబిద్,చల్లమల్ల నరసింహ,సత్యనారాయణ,కరుణాకర్ రెడ్డి,రమేష్ ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం డబ్బుల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలి

**- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జూలై 8 (ప్రజాజ్యోతి):** మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలోని సింగిల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల డబ్బుల అక్రమ బదిలీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన సింగిల్ విండో అధికారులు, గ్రామ సర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో రైతుల సమస్యలను తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ, ధాన్యం విక్రయించిన రైతులకు రావాల్సిన సుమారు రూ.14 లక్షలు ఇతర ఖాతాలకు బదిలీ అయ్యాయని ఆరోపించారు. ఈ ఘటనతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే విచారణ జరిపి రైతులకు న్యాయం చేయడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# 5000 రూపాయల తో విద్యార్థులకు నోట్ బుక్స్ బహుకరణ

**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ -డా. రావుల కృష్ణయ్య**

**పాలకవీడు, జులై 8(ప్రజా జ్యోతి ):** పాలకవీడు మండలం ముసివొద్దు సింగారం ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా. రావుల కృష్ణయ్య, రావుల రామలింగమ్మ కుమారుడు, వారి సతీమణి విజయలత తమ చదువుకున్న పాఠశాలపై ఉన్న అభిమానాన్ని చాటుతూ నేటి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం రూ.5,000 విలువైన నోటు పుస్తకాలు, తెలుగు, ఇంగ్లీష్ కాపీ రైటింగ్ పుస్తకాలను అందజేశారు. వారి ఈ ఉదార సహాయం విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుంది. తమ మూలాలను మరువకుండా స్వగ్రామ పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన డా. రావుల కృష్ణయ్య దంపతుల సేవాభావం నిజంగా అభినందనీయం. ఈ సందర్భంగా వారికి మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,



విద్యార్థుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. వారు ఇలాంటి సేవా కార్యక్రమాలతో మరెందరికో ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఉపాధ్యాయులు అభినందిం చారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 08(ప్రజాజ్యోతి):** రైతు భరోసా నిధుల విడుదలను స్వాగతిస్తూ జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతుందని అన్నారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపిస్తుందని అన్నారు.రైతు చెమటకు విలువ తెలిసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.గతంలో రైతులు పంట పెట్టుబడుల కోసం ఇబ్బందులు ఎదుర్కొనేవారని,ఇప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించేలా రైతు భరోసా నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తూ ప్రభుత్వం రైతు కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు.రైతుల శ్రేయస్సే రాష్ట్ర అభివృద్ధికి మూలాధారమనే నమ్మకంతో ప్రతి నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు.రైతు భరోసా నిధుల విడుదల,రైతులకు నాణ్యమైన విత్తనాల అందుబాటు,సాగునీటి వసతుల మెరుగుదల,వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.రైతును కేవలం ఓటరుగా కాకుండా దేశానికి అన్నదాతగా గౌరవించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,రైతు కుటుంబం బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య,పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా,కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సమగ్ర సవరణను పరిశీలించిన బీజేపీ నాయకులు

**మర్రిగూడ, జూలై 8(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని యరగండ్లపల్లి గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. ఇందులో భాగంగా గ్రామంలోని బూత్ నెంబర్ 241, 242 లలో జరుగుతున్న సవరణ ప్రక్రియను బుధవారం బీజేపీ నాయకులు పరిశీంచారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు దండేటికార్



శోభన్ బాబు పాల్గొని ఓటర్ల జాబితా సవరణ తీరును అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుమారస్వామి, పంగ యాదయ్య, అజిలాపురం శేఖర్, శ్రీరామ్ గౌడ్, పంగ లక్ష్మణ్ లతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరి పాఠశాలలో నూతన నియామకాలు జులై 12 కి పూర్తి

**-మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య**

**పాలకవీడు, జులై 8(ప్రజా జ్యోతి ):**



2026..27 విద్యా సంవత్సరం నుండి నూతనంగా ప్రారంభించ బడుతున్న ప్రైమరీ పాఠశాలల్లో నూతనంగా చేపట్టనున్న ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల నియామకం కోసం గతనెల దరఖాస్తులు స్వీకరించిన విషయం విదితమే, ప్రాథమిక పాఠశాల పాలకవీడు,ప్రాథమిక పాఠశాల జానపహాడ్, ప్రాథమిక పాఠశాల శూన్య పహాడ్ పాఠశాలలో ప్రైమరీ తరగతులు మంజూరైనందున ఈ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారం పై షెడ్యూల్ ప్రకారం మండల వనరుల కేంద్రం పాలక వీడు నందు 1:3 ప్రకారం జాబితా ప్రదర్శించబడును. ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో ఆధారాలతో కూడిన రాతపూర్వక అభ్యంతరాలనుజులై 9 నుండి 10 తేదీ సాయంత్రం 5.00 వరకు అభ్యంతరాలు మండల వనరుల కేంద్రం నందు స్వీకరించబడునని, అభ్యంతరాలు అనంతరం సరి చేసిన 1:3 జాబితా జులై 11, 12 తేదీన తెలుపుతామని మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య తెలిపారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్**



**హుజూర్ నగర్ జూలై 08 (ప్రజాజ్యోతి):**అభివృద్ధి పనులు వేగవంతంచేయాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కోరారు.బుధవారం పట్టణంలోని గోవిందపురం ఎనిమిదవ వార్డులోని ఎస్సీ కమిట్ హాలు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రగతి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను, ఉపేందర్, గొట్టముక్కల రాములు, దాసరి పున్నయ్య, నందిగామ శ్రీనివాసు, జెట్టి ప్రసాదు, బొల్లెద్దు జైలు, ఇట్టి మల్ల మట్టయ్య, రావూరి కార్తీక్, దీవెన్, రంగారావు, రవి, పాల్గొన్నారు.

# ఐటీఐ కళాశాలలో అడ్మిషన్ల గడువు పొడిగింపు

**హుజూర్‌నగర్, జూలై 8:(ప్రజా జ్యోతి):**



హుజూర్‌నగర్ ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ (అడ్వాన్స్‌డ్ స్కిల్ సెంటర్)లో 2026--27 విద్యా సంవత్సరానికి మొదటి విడత ప్రవేశాల దరఖాస్తుల గడువును జూలై 10, 2026 వరకు పొడిగించినట్లు ప్రిన్సి పాల్ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపా రు.పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని తమకు ఆసక్తి ఉన్న ట్రేడ్లలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుతం ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, సీఎన్సీ మెషినింగ్ టెక్నీషియన్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైన్ వంటి ఆధునిక ట్రేడ్లలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.అభ్యర్థులు ఎస్ఎస్సీ మెమో, స్టడీ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డుతో ఝఝఝ.ఊ్ట్. వశ్రీఖఅస్త్రుఖఱ. ప్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 8247506920, 849908 4414, 916028 4139, 8247443682 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**– కీసర సంతోష్ రెడ్డి**



**మోతె జూలై 8 (ప్రజాజ్యోతి ):** మోతె మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరుగు శ్రీకాంత్ చెల్లి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి. ఆశీర్వదించి ఈ సందర్భంగా నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పందిల్లపల్లి పుల్లారావు, కిసాన్ సేల్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మధు రెడ్డి మధుసూదన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మరబోయిన గోపి, మండల కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, గుండ్ల లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, ప్రసాద్, పరమేష్ కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్‌నినో ఎఫెక్ట్ దృష్ట్యా పంటల మార్పిడి తప్పనిసరి

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 08(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లాలో రైతులు సంప్రదాయ వరి సాగుకే పరిమితం కాకుండా,మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల వైవిధ్యం వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పిలుపునిచ్చారు. బుధవారంకలెక్టరేట్‌లో వ్యవసాయ,ఉద్యానవన, నాబార్డ్,బ్యాంకింగ్, పరిశ్రమలు, డీఆర్డీఓ, సహకార శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.క్షేత్రస్థాయిలో అమలవుతున్న పథకాలు,రైతులకు అందుతున్న సేవలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని ఆదేశించారు.ఇందుకోసం మండలాల వారీగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు.విత్తనాలు, ఎరువులను ముందస్తుగానే అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించి, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ఎరువుల కంపెనీలకు సూచించారు.వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను జోడించాలని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాతావరణ సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు చేరవేసేలా ప్లానింగ్ చేయాలన్నారు.పొలాల్లో మిగిలిపోయే వ్యవసాయ వ్యర్థాల ద్వారా బై ప్రొడక్ట్స్ తయారు చేసి అదనపు ఆదాయం పొందే మార్గాలను రైతులకు వివరించాలన్నారు.నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు డీఆర్డీఓ ఆధ్వర్యంలో ఫామ్ పాండ్స్, పర్కోలేషన్ ట్యాంక్స్, మినీ ట్యాంక్స్, ఓపెన్ వెల్స్ నిర్మాణానికి రైతులను ప్రోత్సహించాలన్నారు. కూరగాయల సాగు చేసే వారికి పందిళ్ల ఏర్పాటుకు సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, ఫార్మర్ రిజిస్ట్రీ, రైతు బీమా వంటి పథకాల్లో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో మట్టి నమూనాల సేకరణ వేగవంతం చేసి, భూసార కార్డుల ప్రాముఖ్యతను రైతులకు వివరించాలన్నారు.రైతులు అధిక దిగుబడులు సాధించేలా వ్యవసాయ అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి,సూర్యాపేట జిల్లాను ఆదర్శంగా నిలపాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి,డిఆర్డిఓ పిడి సన్యాసయ్య,జిల్లా ఆర్టికల్చర్ అధికారి నాగయ్య,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**మోతె జూలై 8 (ప్రజా జ్యోతి):** మోతె మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.... సంక్షేమ పాలనలో సరికొత్త చరిత్ర సృష్టించిన మహానాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ సృష్టికర్త పేదల పెన్నిధి సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొలాలు అందే విధంగా పరిపాలించిన దిగువంత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వారిని స్మరించుకుంటూ నివాళులర్పించిన ఆయన చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పందిళ్లపల్లి పుల్లారావు, కిసాన్ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో యూరియా...రైతన్నలూ బుక్ చేసుకోండి

**- ఏవో ఋషేంద్రమణి**



**మిర్యాలగూడ,జూలై 08,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలంలోని 5 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్)లో యూరియా అందుబాటులో ఉందని రైతులు యాప్ లో బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి మేకల ఋష్యేంద్రమణి తెలిపారు. బుధవారం ఆలగడప పిఎసిఎస్ లో యూరియా నిల్వలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని తీసుకోవాల న్నారు.ఇప్పటివరకు మండలంలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా 27,039 యూరియా బస్తాలు బుక్ అయినవన్నారు. యూరియా బుకింగ్ యాప్ లో మార్పులు జరిగాయని రెండేకరాల పంటకు సరిపోయే యూరియా ఒకేసారి చేసుకోవచ్చని, 2నుండి 5ఎకరాలున్న రైతులు రెండు దఫాలు, 5ఎకరాలకు పైగా ఉన్న రైతులు ముందు 40శాతం, రెండోసారి 30 శాతం, మూడో సారి 30శాతం బుక్ చేసుకోవాలన్నారు. మండలంలోని ఆలగడప, అన్నారం, తడకమల్ల, తుంగపాడు, మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘాలలో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని బుక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈఓ నాగయ్య, సైదులు, ప్రవీణ్, వెంకట్రాములు, సుధాకర్ తదితరులున్నారు.

## క్యాన్సర్ చికిత్సలో సాంకేతిక విప్లవం...ట్రూ బీమ్ హైపర్ సైట్ యంత్రం

**–సికింద్రాబాద్ యశోదా కే సొంతం- సౌత్ ఇండియాలో మొదటిది, ఇండియా వ్యాప్తంగా రెండోది**

**-వ్యాధి నిర్ధారణ, చికిత్సలో కచ్చితత్వం- స్వల్ప వ్యవధిలో వ్యాధి నయం చేసే టెక్నాలజీ**

**- ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్, క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ రామకృష్ణ ప్రసాద్**




**మిర్యాలగూడ, జులై 08,( ప్రజాజ్యోతి ):** రోజు రోజుకి అందుబాటులోకి వస్తున్న అధునాతన టెక్నాలజీకీ, సాంకేతిక విప్లవానికి నాందిగా భయంకరమైన క్యాన్సర్ వ్యాధిని నయం చేసే యంత్రం 'ట్రూ బీమ్ హైపర్ సైట్ ' మిషన్ భారత దేశంలో అందుబాటులోకి వచ్చిందని అది దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటిగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి సొంతమని అన్నారు ప్రముఖ రేడియేషన్ అంకాలజిస్ట్, క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ బి రామకృష్ణ ప్రసాద్. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్కైప్లాజాలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నయం కాని వ్యాధిగా ప్రజలను ఆందోళన కలిగిస్తున్న వ్యాధులలో క్యాన్సర్ ఒకటని అన్నారు. కానీ మారిన ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీ సహాయంతో క్యాన్సర్ వ్యాధిని సులభంగా అరికట్టే వెసులుబాటు వచ్చిందని అన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ నిర్ధారణ కోసం అనేక క్లిష్టతరమైన పరీక్షలు నిర్వహించాల్సి వచ్చేదని కానీ నేడు లిక్విడ్ బయాప్సీ అనే ఒకే పరీక్షతో ఎన్నో రకాల వ్యాధులను గుర్తించే వెసులుబాటు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇక సాంకేతిక విప్లవంగా అడుగిడిన అత్యాధునిక రేడియేషన్ యంత్రం ట్రూ బీమ్ హైపర్ సైట్ మిషన్ తో అనేకరకాల చికిత్సలు సాధ్యమవుతు న్నాయని అన్నారు. క్యాన్సర్ ట్యూమర్లను గుర్తించడం తోపాటు, రేడియేషన్ చికిత్సలో పక్కనున్న మంచి కణాలు, ఆర్గాన్స్ దెబ్బతినకుండా కేవలం క్యాన్సర్ కణాలని కచ్చితంగా నయం చేసే వెసులుబాటు ఈ మిషన్ ద్వారా అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం 6 సెకండ్స్ లో కణాల ఇమేజెస్ ను అందిస్తుందని, 16 నిమిషాల్లోనే రేడియేషన్ పూర్తి చేస్తుండటం ఈ మిషన్ ప్రత్యేకత అని అన్నారు. వ్యాధి మొదటి స్టేజిలో ఉంటే కేవలం ఒక సిట్టింగ్ తోనే చికిత్స సాధ్యమవుతుందని, అదే రోగం ముదిరిపోయి ఉంటే వారం రోజుల్లోనే నయం చేయగల పనితనం ఈ మిషన్ కు సొంతమన్నారు. క్యాన్సర్ కణాలను ట్యూమర్లను అడాప్ట్ చేసుకొని చికిత్స అందిస్తున్నందువలన దీనిని అడాప్ట్ రేడియేషన్ మిషన్ అంటారని అన్నారు. క్యాన్సర్ వ్యాధికి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ఏ స్టేజిలో క్యాన్సర్ ఉన్న నయం చేసే అవకాశం ఉందని తెలిపారు. అధునాలో అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మేనేజర్ సుదర్శన్ రెడ్డి, సాయి కిరణ్, తదితరులు ఉన్నారు.

# పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌రిజిస్టర్లు, మెడిసిన్ స్టాక్ పరిశీలన





**నూతనకల్.. జూలై 08 (ప్రజాజ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు నూతనకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతనంగా నిర్మిస్తున్న సబ్ సెంటర్ భవనాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై సిబ్బందిని ఆరా తీశారు ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్‌తో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని ఏఎన్సీ కేసులు నమోదయ్యాయి పీహెచ్‌సీలో ఎన్ని డెలివరీలు చేశారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఫీవర్ సర్వే జరుగుతుందా? ఎన్ని జ్వర కేసులు నమోదయ్యాయి? అని ఆరా తీశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డు, లేబర్ రూమ్, ఫార్మసీ, మెడికల్ ఆఫీసర్ రూమ్, మీటింగ్ హాల్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి శుభ్రతపై పలు సూచనలు చేశారు. మెడిసిన్ స్టాక్ రికార్డ్, ఏఎన్సీ రిజిస్టర్, బర్త్ ప్లాన్ రిజిస్టర్లను స్వయంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ అప్‌డేట్‌గా ఉండాలని ఆదేశించారు.

**మరమ్మతుల కోసం నిధుల మంజూరు:** పీహెచ్‌సీ భవనం పరిస్థితిని గమనించిన కలెక్టర్ రిపేర్ల కోసం తక్షణమే రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటికి అదనంగా పీహెచ్‌సీ వద్ద ఉన్న రూ.4.30 లక్షల నిధులను కూడా భవన మరమ్మతులకే వినియోగించుకోవాలని సూచించారు. వెంటనే జేఏఎస్ మీటింగ్ నిర్వహించి, పనులు ప్రారంభించాలని మెడికల్ ఆఫీసర్, పంచాయతీ రాజ్ ఏఈని ఆదేశించారు.. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు అనంతరం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర బయో బ్యాగుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు... అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సర్వే సిబ్బందితో దీర్ఘ కాలికంగా సేద్యం చేసుకున్న రైతుల భూములకు రి సర్వే పూర్తి చేసి భూభారతి చట్టం 2025 ద్వారా పట్టాలు మంజూరు చేయుటకు నూతనకల్ మద్దిరాల మండలాలకు చెందిన 15 గ్రామాలలో అధికారులతో సమీక్ష నిర్వహించి వాటికి సంబంధించిన ఫై ల్స్ సిద్ధం చేసి డాక్యుమెంట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత రెడ్డి, సిహెచ్ఓ చరణ్ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రైతుల పట్ల సర్కారుది చవితి ప్రేమే బీఆర్ఎస్

**-కన్నేపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించాలి - ఎస్సారెస్పీ కాలువలకు నీరు విడుదల చేయాలి**

**- మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో**



**నూతనకల్... జూలై 08 (ప్రజాజ్యోతి):** కన్నేపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించి, ఎస్సారెస్పీ కాలువల ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు, తాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట--దంతాలపల్లి ప్రధాన రహదారిపై భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు కాలువల ద్వారా నీటిని విడుదల చేయకపోవడంతో మండలంలోని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికే వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో నీరు అందక పంటల సాగు ఆలస్యం అవుతోందని, దీంతో రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కాలువల కింద సాగు చేసే వేలాది ఎకరాల భూములు నీటి కోసం ఎదురుచూస్తున్నాయని, కన్నేపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించి కాలువలకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామానికి సాగునీరు అందేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం రైతుల సమస్యలపై నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.. ధర్నా, రాస్తారోకో కారణంగా సూర్యాపేట--దంతాలపల్లి ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నాయకులతో చర్చించి ఆందోళన విరమింప చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, సర్పంచులు గాదుదుల లింగరాజు, చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి, మహేశ్వరం మల్లికార్జున్, జటంగి సరిత కృష్ణ, మాదాసు వెంకన్న, కాసా నరేందర్, నాయకులు చూడి లింగారెడ్డి, కప్పల రామ్మూర్తి, ఆయా గ్రామాల అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన విభాగం నాయకులు, పార్టీ కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# పశువుల వాహనం పట్టివేత ముగ్గురిపై కేసు నమోదు




**నూతనకల్.. జూలై 08 (ప్రజా జ్యోతి):** అక్రమంగా తరలిస్తున్న పశువుల డీసీఎం ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు బుధవారం మండల పరిధిలోని బిక్కు మల్ల చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా రాజా మహేంద్రవరం జిల్లా జగ్గయ్యపేట సంత నుండి హైదరాబాద్ నర్సంగికి అక్రమంగా తరలిస్తున్న 32 పశువులను పట్టుకొని డీసీఎం డ్రైవర్ సహాయకుడు యాజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు పట్టుకున్న పశువులను రాజపేట గోశాలకు తరలించి సంరక్షకు అప్పగించినట్లు తెలిపారు..

# ఎన్నికల హామీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్



**నూతనకల్... జూలై 08 (ప్రజా జ్యోతి):** ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బక్క హేమల తండా సర్పంచ్ కృష్ణ నాయక్ ను కట్ట మైసమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్క హేమల తండా గ్రామపంచాయతీ ఎలక్షన్లో డ్రైనేజీ కాలువను పూర్తి చేస్తానని పూర్తి చేయడంతో. కేతావత్ తండాకు మంచినీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చి నేడు అవి పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచిని ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**నూతనకల్.. జూలై 08 (ప్రజా జ్యోతి):** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా నూతనకల్ మండల కేంద్రం లో ఇమ్మారెడ్డి నవీన్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో గాజుల సురేందర్ సంద వెంకన్న వేణు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల భద్రతలో పోలీసుల నిరంతర కృషి

**--హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు**




**హుజూర్ నగర్ జూలై 08 (ప్రజా జ్యోతి):** జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా వేపల సింగారం గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని ని ర్వ హి ం చా ర ు. ఈ కార్యక్రమానికి హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, ఎస్ఐ నరేష్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత, వర్గ విభేదాలు, తగాదాలకు దూరంగా ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే చట్ట పరిధిలో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. వర్గ తగాదాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీట్లు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు బైండోవర్ చర్యలు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. పోలీసు శాఖ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కట్టుబడి ఉందని, నేరాల నియంత్రణ కోసం తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు రాత్రింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రైవేట్ స్కూల్ బస్సు ప్రమాదం..

**ప్రైవేట్ పాఠశాలలపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన స్కూళ్లను సీజ్ చేయాలి..**

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మిరియాల శ్రీనివాస్ డిమాండ్..**

**కురవి,(ప్రజాజ్యోతి),జూలై 8 :**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో జరిగిన నాగార్జున ప్రైవేట్ స్కూల్ బస్సు ప్రమాదంపై ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జిల్లా నాయకుడు మిరియాల శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.విలేకరులతో మాట్లాడుతూ..ప్రమాదంలో గాయపడిన సుమారు 40 మంది చిన్నారుల పరిస్థితి తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలను నిర్వహిస్తోందని ఆయన ఆరోపించారు. మాదిగల భూమి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఎలాంటి పూర్తి అనుమతులు లేకుండానే పాఠశాలను ఏర్పాటు చేశారని,ఈ విషయమై గతంలో ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.పాఠశాలలో తగిన సంఖ్యలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేరని, అనుమతులు లేని హాస్టల్ నిర్వహిస్తున్నారని, విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ అన్ని సౌకర్యాలు ఉన్నట్లు అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా ఒకే బస్సుతో వందలాది మంది విద్యార్థులను వివిధ ప్రాంతాలకు తరలించడం వల్ల డ్రైవర్‌పై తీవ్ర ఒత్తిడి ఏర్పడి,అధిక వేగంతో బస్సు నడపడం ఈ ప్రమాదానికి కారణమైందని అన్నారు.స్కూల్ బస్సులకు సరైన ఆర్‌సీ, ఫిట్‌నెస్, అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాలపై సంబంధిత శాఖలు వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.జిల్లాలో నిబంధనలు పాటించకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేసి,అక్రమాలు తేలితే వెంటనే సీజ్ చేయాలని,విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి, ప్రజలు ప్రభుత్వ విద్యాసంస్థలను ఆశ్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీతో పాటు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తామని మిరియాల శ్రీనివాస్ హెచ్చరించారు.

# మంత్రి సీతక్కని కలిసిన, వినతి పత్రం ఇచ్చిన సర్పంచులు

**బయ్యారం,,జులై 8. ప్రజాజ్యోతి**

గ్రామ సమస్యలు,పరిపాలన,అభివృద్ధి తదితర అంశాలపై సర్పంచులకు,పంచాయతీ కార్యదర్శులకు జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం బుధవారం మొదలైంది. జిల్లాలో గ్రామ పంచాయతీల ప్రథమ పౌరులకు మొదటి విడత ఐదు శాఖల అధికారులతో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ అధికారి దివ్య,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క,ఎంపీ బలరామ్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొని సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ పాల్గొని బయ్యారం,జగ్గుతండా గ్రామపంచాయతిలలో పలు సమస్యలపై మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు.

# ఎస్సీ హాస్టల్ తనిఖీ చేసిన తాహశీల్దార్‌నాగరాజు

**బయ్యారం,జులై 8. ప్రజాజ్యోతి**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష ఆదేశాలతో బయ్యారం మండల తాహశీల్దార్ నాగరాజు బుధవారం సాయంత్రం ఎస్సీ బాలుర హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మెను, వంటశాలను,పరిసరాలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని వార్డెన్ కు సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# పాలకవీడులో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పాలకవీడు, జులై 8(ప్రజా జ్యోతి ):**

పాలకవీడు మండల పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల శాఖ అధ్యక్షులు కొండ బాలకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సంఘంగా పిఆర్టియు నిలుస్తోందని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు అభివృద్ధికి తోడ్పడుతున్న పిఆర్టియు సంఘాన్ని బలోపేతం చేస్తున్న సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.జూలై 15 నుంచి ఉపాధ్యాయులకు ఈహెచ్ఎస్ కార్డులు అందనున్నాయని, అలాగే పిఆర్సి అమలు, పాత పెన్షన్ విధానం సాధన కోసం సంఘం తరఫున కార్యాచరణ కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాలకవీడు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ యూసుఫ్, అనంతగిరి మండల శాఖ అధ్యక్షులు మహమ్మద్ జహీర్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు, రాష్ట్ర శాఖ బాధ్యులు ప్రగడ శేఖర్, పిఆర్టియు సీనియర్ సభ్యులు మొక్క రమేష్, నాగరాజు, క్రాంతి, తిరుపతి, వినోద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ ప్రభుత్వ పాఠశాలకు 10 వేల రూపాయల ఆట వస్తువుల వితరణ



**పాలకవీడు, జులై 8(ప్రజా జ్యోతి ):**

జాన్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థులకు 10,000 రూపాయల విలువ కలిగిన ఆట వస్తువులను జాన్ పహాడ్ గ్రామ వాస్తవ్యులు,ఆళ్ల శ్రీనివాస రావు కొనుగోలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల రావు కు అందచేయడం జరిగింది.విద్యార్థులు ఈ క్రీడా వస్తువులను వినియోగించుకొని ఆటలలో బాగా రాణించి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడా వస్తువుల దాత ఆళ్ల శ్రీనివాస రావు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ వేణుగోపాలరావు ,వ్యాయామ ఉపాధ్యాయులు శేషి రెడ్డి, పవన్ కళ్యాణ్, నరసింహారావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.

**గ్రామస్థాయిలో సైబర్ అవగాహన పెంచాలి**

**ఎస్పీ డా. శబరీష్**




**డోర్నకల్ జులై 8 ప్రజా జ్యోతి:**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, ఐపీఎస్ బుధవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, రికార్డుల నిర్వహణ, రిసెప్షన్, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని పెండింగ్ కేసుల వివరాలను సమీక్షించి దర్యాప్తు వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసును బాధ్యతాయుతంగా విచారించాలని సీఐ చంద్రమౌళి సూచించారు.స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పోలీసింగ్ ఉండాలని, ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు.నేరం జరిగిన తర్వాత స్పందించడం మాత్రమే కాకుండా, నేరాలను ముందుగానే నిరోధించే ్రాతీశ్భుష్లెఅజవ ్రాశీశ్రీఅషెఅఅస్త్రకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాలు, తండాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని పేర్కొన్నారు.జజుచీూలో ప్రతి కేసు, ఎఫ్ఐఆర్, దర్యాప్తు పురోగతి, స్టేషన్ దినచర్యలు, ఇతర ఆన్‌లైన్ రికార్డులను ఎప్పటికప్పుడు 100 శాతం నమోదు చేయాలని, ఎలాంటి పెండింగ్ ఉండరాదని స్పష్టం చేశారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రతి గ్రామంలో, పాఠశాలలు, కళాశాలలు,, యువజన సంఘాల వద్ద విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. డిజిటల్ అరెస్టు మోసాలు, లోన్ యాప్‌లు, ౫ూ మోసాలు, పెట్టుబడి మోసాలు, సోషల్ మీడియా మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాత్రి వేళల్లో బ్లూ కోల్ట్స్, మొబైల్ పెట్రోలింగ్, బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, చోరీలు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.విలేజ్ పోలీస్ అధికారులు (ఫూూలు) గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచుకొని స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం, కేసుల దర్యాప్తులో జాప్యం, ఆన్‌లైన్ అప్‌డేట్లలో ఆలస్యం, ప్రజలతో అమర్యాదకరంగా ప్రవర్తించడం వంటి అంశాలను ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. ప్రతి అధికారి, ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.